# శిష్యులనుగా చేయుటకు సాహసించుము: విశ్వాసులను తీర్చిదిద్దుటలు

## అనుభవపూర్వక సంగతులు - కార్యక్రమం 3.

**అనౌన్సర్:** మీరేమి ఆలోచిస్తున్నారో అదే ముఖ్యమైన విషయము. యేసు క్రీస్తు అమెరికా, కెనడా, మధ్య అమెరికా, దక్షిణ అమెరికా, యూరపు, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా, ఆసియా, ఫిలిప్పియన్సు, ఆస్ట్రేలియాలోని క్రైస్తవులు ముఖ్యంగా ఏంచెయ్యాలని కోరుతున్నాడు? నాకు శిష్యులనుగా చేయుడని యేసు చెప్పెను. శిష్యులనగా ఎవరు? శిష్యులను ఎలా చెయ్యాలి? దీనికి జవాబు చెప్పే అతిధి రబ్బీ గల్లాటి, మూడు వేల రెండొందల సభ్యులున్న చర్చికి పాస్టరు - నాలుగు ఉదయారాధనల సంఘం. ఈయన ఏడాదికి ఎనిమిది మందిని శిష్యులనుగా చేస్తున్నాడు. వారు వెళ్లి పలువురిని శిష్యులనుగా చేస్తున్నారు. మీరు ఎన్నడూ ఎవర్నీ శిష్యులనుగా చేయకపోతే ఇప్పుడు చేయడం సాధ్యమేనా? తెలుసుకోవలసిన ఆచరణాత్మక అంశాలేమిటి? ఈ అంశాలను నేటి జాస్ ఆంకేర్ బర్గ్ షో కార్యక్రమాన్ని తెలుసుకుంటారు.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మా కార్యక్రమానికి స్వాగతం. ఈ రోజు మీకొరకు ఒక మంచి విషయాలను చెప్పనున్నాము. మేము మనము నివసిస్తున్న ఏడు బిలియనుల జనాభా ఉన్న ప్రపంచములో నాలుగున్నర బిలియనుల ప్రజలు యేసు ప్రభువని తెలియనటువంటి వారున్నారనే నిజము గురించి మాట్లాడనున్నాము. కనుక ఏమి జరగనున్నది? ఏది జరగ వలసి యున్నది? దేవుని ప్రణాళిక ఏమిటి?

దేవుని ప్రణాళికేమంటే గొప్ప పని, అక్కడ నీ మరియు నావంటి క్రైస్తవులను ఆయన ప్రపంచములోని పంపిస్తున్నారు, మన ప్రక్కవారిదగ్గరకు, మరియు మనకు తెలిసిన స్నేహితులకు, వారికి ప్రభువు గురించి చెప్పడానికి మరియు శిష్యులుగా చేయుటకు. యేసు చెబుతున్నది, "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధి కారము ఇయ్యబడియున్నది." ఆయన దేవుడై యున్నాడు దాని ఆధారంగానే చెబుతున్నాడు, " వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి;"

ఇప్పుడు మీరు శిష్యులనుగా ఎలా చేస్తారు?మనమదే మాట్లాడుతున్నాము, మరియు మనము ప్రజలు చెబుతున్న ఎదురయ్యే సహజ విషయాలను చర్చిస్తున్నాము... "ఏమి చెయ్యాలో నాకు తెలియదు. ఏమి చెప్పాలో నాకు తెలియదు." ఐతే నేను మన దేశములోనే గొప్ప బైబిలు ఉపాధ్యాయుడైన రోబి, గల్లాటిని నేటి మన అతిథిగా ఆహ్వానించాను. ఆయనకు 3200 మించిన విశ్వాసులుకల సంఘముండి ఆదివారం నాలుగు ఆరాధనలు నడిపిస్తున్నారు, అయిననూ ఆయన గడిచిన ఏడు సంవత్సరాలుగా ఆయన 30 మందిని శిష్యులుగా మార్చారు, వారిలో కొందరు వ్యక్తులు ఇప్పుడు బయటకు వెళ్లి మరికొందరిని శిష్యులుగా చేస్తున్నారు. దానినీయన ప్రధానముగా ఎంచుకున్నారు. మరియు, రోబి, మీరిక్కడునందుకు నాకెంతో సంతోషంగా ఉంది. గత వారము చూడని వారికోసం మేము బైబిలును గురించి మాట్లాడనున్నాము. తర్వాత యేసు ప్రభువు యొక్క శిష్యులుగా చేయుటలో ప్రార్థన యొక్క స్థలమేమిటో చెప్పాలని ఆశిస్తున్నాము.

గుర్తుచేసుకుందాము. మొట్టమొదట శిష్యుడంటే ఎవరు? మరియు మీరెలా ప్రారంభిస్తారు? బైబిలుయొక్క స్థానమేమిటి? మనము దేనిని మాట్లాడుతున్నామో కొద్దిగా మాకు గుర్తుచేయండి.

**డా. రోబ్బి గల్లాటే:** శిష్యరికము గురించి మాట్లాడుకుంటున్నాము. శిష్యుడు నేర్చుకునే వాడు. ఇది పనివానికి వాడబడిన మరొక మాట. మరియు నేను వాడుతున్న మాటలు "శిష్యుడు", "శిక్షకుడు" మరియు

"గురువు" అనే పదాలను ఒకదాని బదులుగా ఒకటి వాడుతున్నాము, కాని గుర్తించుకోవలసిన ముఖ్యవిషయము: ఇది కేవలము మీకు తెలిసినది కాదు, ఇది మీకు తీసిన దాని ప్రకారము ప్రవర్తించడము. ఇది మీరు శిష్యులనుగా తిసిద్ధము చేస్తున్న వారికి ఎలా జీవించాలో చూపించడము.

మొదటి భాగములో, పనిని ప్రారంభించుటలోని ముఖ్య విషయమేమిటో గమనించాము. ఎక్కడ కలుసుకోవాలి? మీరు స్టార్ బక్స్ దగ్గర కలుకోవచ్చని చెప్పాము; మీరు కఫీ హౌస్ లో కలుసుకోవచ్చన్నాము; మీరు పుస్తక దుకాణంలో కలవచ్చన్నాము; మరియు ఒక ప్రత్యేక గదిలో కలవొచ్చన్నాము; మరియు ఇంటిలో కూడా కలవొచ్చన్నాము. కాని నలుగురికి మించి సమూహ ముండకూడని చెప్పాము; ముగ్గురు మంచి సంఖ్య అన్నాము, కాని నలుగురికి మించకుండుట మంచిది. తర్వాత వాక్యము యొక్క ప్రాధాన్యత ఏమిటి మరియు మనకు తెలిసిన వాటన్నిటికీ వాక్యమెలా మూల రాయిగా ఉన్నదో మాట్లాడుకున్నాము. మరియు వాక్యము మనలో ఇమిడిపోయంత వరకు మనము వాక్యంతో సమయము గడపాలని చెప్పాము.

ఇక గతవారంలో మేము చెప్పినది, శిష్యులుగా చేసే ప్రక్రియలో వాక్యమును మనమెలా ఉపయోగించుకోవాలి? అప్పుడు మనమొక పదము దగ్గరకు వచ్చాము: HEAR - హెచ్చించు, వివరించు, అనుకరించు, స్పందించు. మనము బైబిలును చదువుతున్నప్పుడు ప్రభువు మంత్తో మాట్లాడుతున్నప్పుడు వాక్యంలో కొన్ని వచనాలను హెచ్చిస్తాము. దాని తర్వాత మనము వాక్యంతో సమయము గడుపుతాము. మనము వివరణ సమయములో ప్రశ్నలను అడుగుతుంటాము: వాక్యము యొక్క అర్థమేమిటి? లేక ఈ వాక్యభాగములో పరిశుద్ధాత్మ ఉద్దేశమేమిటి? ఇక దాని తర్వాత ముఖ్యమైన విషయము దగ్గర కొచ్చాము అదే, "అనుకరణ". మంచిది, మీకు తెలుసా, ఈ వాక్యమును నేనెలా అనుసరించాలి? ఇప్పుడు, మనము దానిని వివరించుకున్నాము, మనము ముఖ్యముగా గుర్తించుకోవలసింది వాక్యము అప్పటి కాలములో చదివిన

వారెలా అనుసరించాల్సివచ్చిందో నేడు కూడా మానమునూ అలానే అనుసరించవలసిన అవసరత ఉన్నది. కనుక మనము అర్థించుకోవలసిన ఒక విషయము, వాక్య అర్ధమును వివరించినప్పుడు, మనము వాక్యంతో వాక్య అర్ధము వివరిస్తాము. ఇపుడు వింటున్నవారు "మంచిది, నేనాడేలా చెయ్యాలి రోబి? కొన్ని సార్లు దానిని అర్ధం చేసుకోవడము కష్టము మరియు కొన్ని సార్లు అర్ధమే కాదు" అంటారు. నాకు సహకరించిన కొన్ని విషయాలను చెప్పనివ్వండి.

**డా. రోబ్బి గల్లాటే:** మొదటిగా, బైబిలు నిఘంటువు కలిగియుండుట మంచిదే. నాకు గుర్తున్నట్లుగా, శిష్యులను చేసే ప్రక్రియలో, డేవిడ్ ప్లాట్ నా పుట్టిన రోజు బహుమానముగా ఇంతకుముందు ఇచ్చాడు. మరియు అతనన్నాడు, "రోబి, నీవు ఉపయోగించుకోనున్న బహుమానమిది". అతడు సరిగానే చెప్పాడు. అది బైబిలు నిఘంటువు.

దానితో పాటుగా, స్టడీ బైబిలును కూడా కలిగియుండుట మంచిది. మనము ముందు వాక్యంతో పాటుగా వ్యాఖ్యానం కూడా ఉంచుకోవడము మంచిదని మరియు  దానినెలా ఉపయోగించుకోవాలనేది చెప్పానని తెలుసు. కాని కొందరు చెబుతుండవచ్చు, "మంచిది, దానిని కొనడానికి అవసరమైన డబ్బులు నాదగ్గరలేదు". లేక "దానిని ఎక్కడ కొనాలో నాకు తెలియదు". నేడు అన్నిటినీ మనము ఇంటర్నెట్లో చూడవచ్చు. మీరు మంచి వెబ్సైట్స్ Bible Gateway లేక Bible.org చూడవచ్చు, అవాటిలో గొప్ప విషయాలు లభిస్తాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : వాటిని మీరు పోల్చి చూడవచ్చు. మీరు ఒక వచనాన్ని తీసుకుని అన్ని తర్జుమాలలో పోల్చి చూడవచ్చు. మరియు వాటిలో ప్రతి మాట క్రింద హిబ్రు మరియు గ్రీకు పదాలు కూడా

వ్రాయబడి యుంటాయి, కనుక ప్రతి మాటను వివిధ తర్జుమాలు ఎలా తరుజుమా చేశాయనేది మీరు గమనించ గలుగుతారు.

డా. రోబ్బి గల్లాటే: కచ్చితంగా. కనుక మీకెప్పుడైతే బైబిలును మీకు మీరుగా ఎలా పరిశీలించవచ్చు, అర్ధము చేసుకోవచ్చో తెలుసుకున్న తర్వాత, మీరు శిష్యులుగా చేస్తున్న పురుషులు లేక స్త్రీలతో సమూహములుగా కూడుకుంటారు. మరియు తాము చదువుకునే సమయమును గురించి బాధ్యత కలిగియుండులాగున ఉంచుతా ముఖ్యము. మీకు తెలుసా, ఏకాంత సమయములో, ప్రభువుతో ఏకాంతముగా గడుపుతా ముఖ్యమని గ్రహించాలి. నేను ఎవరినైతే శిష్యులుగా చేస్తున్నారో వారు ప్రతి రోజు వారు ప్రభువుతో ఏకాంత సమయము గడపాలని; 20 నిమిషాలో లేక 30 నిమిషాలో గడపాలని ప్రోత్సహిస్తాను, కాని ఇది ప్రతిరోజు చెయ్యాలి. మరియుమేము తిరిగి ఒక చోటికి వచ్చినప్పుడు, వారిని బాద్యులనుగా నేను చేస్తాను. జాస్, ప్రారంభించినప్పుడే నేను వారితో, "ఒక వారముగా మనము కంఠస్థము చేస్తున్న ఆ కంఠత వాక్యమును అప్పగించామని చెబుతాను" వారలా చేస్తారు. వారు వచనాన్ని కంఠస్థము చేయకపోతే, వారెప్పుడు అవమాన పడతారు:"మంచిది, నేనలా చేసియుండాల్సింది". వారు బాధ్యులుగా ఉండటానికి నేనలా చేస్తాను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును. మీరే వచనమును కంఠస్థము చేస్తున్నారో అనేకాదు కాని ఆ వచనము నాతో మాట్లాడుతున్నదనేది ముఖ్యము. ఆ వచనాలు సజీవంగా వస్తాయి, మరియు ప్రత్యేకముగా వాటిని గురించి ఇతరులతో మాట్లాడుతున్నప్పుడు. అంతేకాక తర్వాత కూడా, మీ మనస్సులో నున్న ఈ వచనాలు, మీరు నిజముగా కంఠస్థము చేసినప్పుడు అవి మారములోని మిగిలిన పరిస్థితులలో గుర్తుకు వస్తుండటమును గమనించినప్పుడు ఆశ్చర్యమనిపిస్తుంది.

డా. రోబ్బి గల్లాటే: అవును, కచ్చితంగా. నీవారోజు చదివిన వచనాలను మీ జీవితములో ప్రజలు ఉపయోగించుట అమోఘము. తర్వాత ప్రార్ధన విషయములో వారికి బాధ్యత నిస్తాను. మీరు మీ వ్యక్తిగత జీవితములో ప్రార్ధన చేస్తున్నారని వారి నడిగి వారికి బాధ్యత అప్పగించుటే కాక సమూహములో కూడా ప్రార్ధన చేయిస్తాను. మరియు ప్రార్ధన నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను, ప్రార్ధించుట వలన కాదు, కాని ఇతరులు ప్రార్ధిస్తే వినుట వలన. ఇతరులు ప్రార్ధించినప్పుడు వినుట వలన ఎలా ప్రార్ధించాలో నేర్చుకున్నాను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఒక అడుగు వెనక్కి వెళదాము, మొదటి రెండు వారములు చూడని వారికొరకు, మీరునూతనముగా క్రైస్తవులుగా మారినప్పుడు మరియు పాప జీవితమునుంచి అప్పుడే వచ్చారు మరియు మీరు కరుకైన వ్యక్తులుగా ఉన్నారు మరియు మీరు ఎటు వెళ్ళాలో తెలియనప్పుడు మాట్లాడటము సులభమే. నిజానికి, మీరు క్రైస్తవులుగా మారిన తర్వాత తిరిగి పాపములోనికి వెళ్లిపోతున్నారు. కనుక మీరు కష్టపడుతున్నారు. అప్పుడు ఎవరో మీతో వచ్చి ఈ ప్రక్రియలో బాగమగునట్లుగా ఎలా మిమ్ముమను ఆహ్వానించారు?

డా. రోబ్బి గల్లాటే: అవును. ఒక వ్యక్తి ఒకరోజు మందిరములో నా దగ్గరకు వచ్చి, "బైబిలును చదవటానికి, వచనాలు కంఠస్థము చేయడానికి మరియు ప్రార్ధించడానికి ఇష్టపడుతున్నావా?" అన్నాడు. ఇప్పుడు, అనేకులనుకుంటారు, "ఎవ్వరూ నాతో ఇలా చెయ్యరు. యెవ్వరునూ అలా చేయడానికి ఒప్పుకోవడము లేదు". ఇలా ఎంతమంది చెబుతారో చూస్తే ఆశ్చర్య పోతారు... మన జీవితములోనే, మన ప్రక్కవారే, మన సొంత మందిరములోని మీరు చెప్పుకుంటూ వెళితే ఎంతమందిలా చెబుతున్నారో చూస్తే ఆశ్చర్యపోతాము, "బైబిలును చదవటానికి, వాక్యమును నేర్చుకోడానికి, కంఠస్థము చేయడానికి ఇతరులకై ప్రార్ధించడానికి, ఇతరులకై బాధ్యత

తీసుకోడానికి వారముకు ఒక్కసారి కూడుకోడానికి సిద్ధమేనా అంటే", ఎంతమంది అవునని చెబుతారో చూస్తే ఆశ్చర్యపోతారు. సమస్యేమంటే మనము అడగము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును. నేనేమంటానంటే, రోబి, వారు సహవాసముకు వచ్చినప్పుడు మొదటి సారి వారి ముందు నీవేది ఉంచుతావు. మీరనొచ్చు, "మనము కలవడము ఎంతో సంతోషంగా ఉంది, మనమెక్కడ చేయనున్నదేమంటే ఇదే". ఆ మొదటి సమావేశమును మీరెలా ప్రారంభిస్తారు?

**డా. రోబ్బి గల్లాటే:** మంచిది, నేను వారితో ఒక నిబంధనను చేస్తాను. తర్వాత అంటాను, "ఇది ముఖ్యమైన సమావేశము. మనము ముందున్న 12 లేక 18 నెలలో కలిసి జీవితము గడపనున్నాము. మరియు మీరు తప్పక ప్రతి సమావేశముకు రావాలని చెబుతున్నాను". దానికి కొందరు ఇది నాకు "ఉహ్, సరిపోయింది కాదు, రోబి. నాకిష్టములేదన్న వారు కూడా ఉన్నారు". కాని అది పోనివ్వండి. ఎందుకంటే యేసు ఏమిచేశాయాడంటే, ప్రజలు ఆయనతో శిష్యరికపు సంబంధముకు వచ్చినప్పుడు ఆయన త్రాసును క్రిన్సికి వచలేదు కాని పైకి లేపాడు. నీకా కద గుర్తున్నదా. ఒకాయనన్నాడు, "నేను నిన్ను వెబడిస్తాను, కాని మొదట నా తండ్రిని సమాధిచేయనివ్వండి". అందుకు యేసు, "నీవాలా చేయలేవు. రాజ్యము నేడు చాలా ముఖ్యమైనది". కనుక శిష్యరికపు సంబంధమే అసలైన సంబంధమని గుర్తించుకోవడము ముఖ్యము; ఇది బాధ్యతాయుతమైన సంబంధము; మరియు ఇది మరొక వ్యక్తితో నిబంధనతో ప్రారంభించే సంబంధము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును. మరియు దేవుని వాక్యమును కలిసి చదవటం మొదలుపెట్టినప్పటినుండి దేవుడు నీకు చూపిస్తున్నట్లుగా మరియు ఇతరులకు వివరిస్తున్నప్పుడు మీతోటె స్వయముగా మాట్లాడుతున్నట్లుగా అనిపించడాన్ని గమనించాను. అది నీ జీవితములో పనిచేస్తుంది. మీరు

ప్రార్థించినప్పుడు, ఇప్పుడు ఈ  రోజు మనము మాట్లాడబోతున్న విషయము ఇదే, నీవు ప్రార్థించినప్పుడు దేవుడు నీ జీవితములో వాటిని నెరవేర్చడము నీ స్నేహితుల జీవితములో నెరవేర్చడము చూస్తావు. ఒక ప్రదర్శన కొనసాగుతూ ఉన్నది. మీరు కూర్చున్న చోటును విడిచి అసలైన పనిని ప్రారంభించకుంటే క్రైస్తవ జీవితములో అసలైన ఆనందమును నీవు అనుభవించలేవు.

**డా. రోబ్బి గల్లాటే:** అవును. నాకమంది ప్రజలు జాస్, ఎలా ప్రార్థించాలో మరియు ఎలా వాక్యమును చదవాలో మరియు వాక్యమును కంఠస్థము చెయ్యాలో తెలియదనుకుంటాను ఎందుకంటే అవెలా చెయ్యాలో వారికెప్పుడూ నేర్పించబడలేదు. మరియు వారి ప్రార్థనలకు దేవుడు జవాబిస్తాడని వారు నిజముగా నమ్మడము లేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది, మొదటిగా వాక్యంలో ప్రార్థన గురించి వ్రాయబడిన వాగ్దానములలోని నిజమును మాట్లాడుకుందాము. నాకున్న అతిపెద్ద సమస్య ఏమంటే దేవుడు నాకొరకేదైనా చేస్తాడని నేనస్సలు నమ్మలేదు సరేనా? నేనెల్లప్పుడూ, ఆహ్, ఆయన రోబీకి ఏదైనా చేస్తాడు మరియు ఇతర పాస్టరులకు ఆయన చేస్తాడు కాని, మీకు తెలుసా, ఆయన అంకెర్ బర్గ్ కు ఏదైనా చేస్తాడని నేను అనుకోలేదు. మరియు నేను చెప్పినట్లుగా, నేనీవచనాలను చూచినప్పుడు, యిర్మీయా 33:3, "నాకు మొఱ్ఱపెట్టుము" దేవుడంటున్నాడు "నేను నీకు ఉత్తరమిచ్చెదను," మీరు ప్లంబరో, లేక పాఠశాలలో బోధకుడా, మీరు నర్సో లేక మీరు విద్యులో అయుండి మీజీవితములో పాపమును కలిగియుంటే, మీకు ఆత్మీయత లేకుంటే, మీరు కేవలము "దేవుడు నాకిది చేస్తాడని అనుకోడము లేదంటే". అవునా? మీరే దేవునికి మొఱ్ఱపెట్టి సహాయము చేయమని అడగాలి. మరియు నేను సహాయము చేస్తానని దేవుడు చెబుతున్నాడు. "అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరకును,ఒ తట్టుడి మీకు తీయబడును."

ఈ కార్యక్రమమును చూస్తున్న వారికి దేవుని మీరొక పెట్టాలో ఉంచవద్దని నేను ప్రోత్సహిస్తున్నాను. మీ జీవితములో ఉన్న పాపములన్నిటినీ చూసుకుంటూ ఇది నాకు జరగదనుకోవద్దు. మీ జీవితములోని పాపములను గురించి నేను మాట్లాడినప్పుడు, సరేనా, మీరున్న పరిస్థిని గురించి మొదటిగా మీరు మాట్లాడండి మీరు ప్రార్ధించగలరని మీరెందుకు అనుకోవడము లేదు?

డా. రోబ్బి గల్లాటే: అవును కచ్చితంగా.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : దానిగురించి మాట్లాడండి.

డా. రోబ్బి గల్లాటే: మంచిది, నేను మత్తుపదార్ధాల బానిసత్వమునుండి బయటకు వచ్చాను. నేను కొన్ని కార్యక్రమాలకు ముందు హీరాయిను కొకైను మరియు రోజుకు 180 డాలరుల మత్తుపదార్ధాల బానిసత్వమునుండి ప్రభువు నన్ను విడిపించాడని మీకు చెప్పాను. ప్రభువుతో సంబంధము కలిగియుండాలనికాని, లేక దేవుని సేవ చెయ్యాలనే ఆకాంక్ష కాని లేదిప్పుడు నాకు. కాని వాటన్నిటినుండి యేసు నన్ను విడిపించాడు. కనుక నేను ఎప్పుడైనా నా పాతజీవితాన్ని గుర్తుచేసుకుంటే- నేను ప్రభువుపై ఆనుకునే లేక ప్రార్ధించే అవకాశాన్ని ఎంతమాత్రమూ కలిగియుండగల వాడను కాను. కాని నా పాతజీవిత ఆధారముగా దేవుడు నన్ను తీర్పుతీర్చలేదని నాకు తెలుసు; దేవుడు నన్ను క్రీస్తు నీతి ఆధారముగా తీర్పు తీర్చాడు. మరియు క్రీస్తు వలననే, నేను దేవుని ఎదుట నిలువగలుగుతున్నాను మరియు దేవుని నాకొరకిది చేయమని అడగగలుగుతున్నాను, ఎందుకంటే క్రీస్తు నాకును దేవునికి మధ్య మధ్యవర్తి.

ప్రజలు దేనిని గుర్తించలేదని నా నమ్మకమంటే: విశ్వాసులముగా మన ప్రార్ధనలకు దేవుడు జవాబియ్యాలనుకుంటున్నాడు. మనమాయనను దేనినడిగినా సంతోషముగా ఇవ్వాలనుకునే తండ్రి

వంటివాడు. సమస్యేమంటే మనమాయనను అడగము. చూడండి, ప్రార్థనంటే దేవునితో మాట్లాడటము; వాక్యము దేవుని మాట వినడము. ఎప్పుడైతే మన మనస్సునో వాక్యంతో నింపుకోడానికి వాక్యమును తెలుసుకోడానికి దేవుని హృదయాన్ని తెలుసుకోడానికి ప్రారంబిస్తామో, అప్పుడు దేవునికి ఎలా ప్రార్థించాలో తెలుసుకుంటాము.

చూడండి, కీర్తనలలో వారెప్పుడూ చేసినది, మరియు మనము నేర్చుకోదగినది, వారెప్పుడు తమ ప్రార్థనలను దేవుని లక్షణములతో ప్రారంభించారు: దేవుడెవరు, ఆయన గొప్పతనము, ఆయన కృప, ఆయన దయ, ఆయన దీర్ఘశాంతము. వాటితో వారు ప్రారంభించారు, దేవుడు ఎవరనేది ఆయనకు గుర్తుచేయడానికి కాదు, కాని వారు దేవుడేంత గొప్పవారో గుర్తుచేసుకున్నారు. అప్పుడది వారిని సరైన స్థితిలోకి తీసుకువచ్చింది. అప్పుడు వారు దేవుని ఏది అడగాలనుకున్నారో అది అడిగారు. మరియు మనము గుర్తించుకోడానికిది మంచి విషయము, మనము దేవునికి ప్రార్థించడము మొదలుపెట్టినప్పుడు, దేవుడు ఎవరనేది మనకు గుర్తుచేయబడుతుంది, అప్పుడు మనము దేవుని వ్యక్తిగత విషయాలను మరియు మన జీవితాలకు కావలసిన వాటిని అడగవచ్చు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది, మనమిప్పుడొక విరామం తీసుకోనున్నాము. మేము తిరిగి వచ్చిన తర్వాత ప్రార్థన గురించి మరిన్ని విషయాలు చెప్పనున్నాము. మరియు నాకు గుర్తుకు వచ్చే బైబిలులోని ఒక వచనము : "మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలంకించుననని మన మెరిగినయెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగిన వని యెరుగుదుము." నాకింకోటి గుర్తొస్తుంది నేను ఉన్నత పాఠశాలలో ఉన్నప్పుడు నా స్నేహితులలో కొందరు తమ తల్లిదండ్రులతో చెప్పినది, మీకు తెలుసా, ఒకరికి ఆత్మహత్య చేసుకోవాలనుకున్న తల్లి ఉంది ఆమె తిరిగి అలా చేయాలనుకున్నదట. అతడు నన్నడిగినది,

"మనమామే గురించి ప్రార్థించవచ్చా అన్నాడు? దేవుడు తప్పక మన ప్రార్థనలకు జావాబిస్తాడని అనుకుంటున్నావా?" నేనప్పుడు కేవలము ఉన్నత పాఠశాల విద్యార్థిని. నేను క్రైస్తవుడను అతడు కొత్తగా క్రీస్తును అంగీకరించినవాడు. అప్పుడు నేననుకున్నాను, ""అయ్యో, ఇది కొరకరాని కొయ్యగా ఉంది. నా ఉద్దేశము, ఇది కచ్చితంగా జరుగనుందా ... ఇది నిజంగా నెరవేరుతుందా అనుకున్నాను.

మరియు ఆవచనాల ఆధారముగా, దేవుని అడగటానికి కావలసినంత ధైర్యం కలిగింది, ఆమె జీవితములో ఆయన క్రియ చేయునా, మరియు మొదటిగా ఆయన ప్రభువైన యేసు దగ్గరకు ఆమె రక్షించబడునట్లు తీసుకు రాగలడా; ఇక రెండవది ఆమెకు ఎంతో నిరుత్సాహము కలిగించిన సమయాలను దేవుడు తీర్చునా? మరియు మేము చూసినప్పుడు, దేవుడు వాటిని చేసాడు. మరియు నేను చెప్పేది, మీకెప్పుడు ఇలా నిజ జీవితములోని సాక్ష్యాలుంటాయో, వాటి గురించి ఇంకా నేను చెప్పాలనుకుంటున్నాను; ప్రజలు ఎప్పుడైతే దేవుడు నాకిది చేస్తాడా అని అడిగితే? మీకు తెలుసా మీ జవాబు అవును. నీవు ఆయనను వాక్య ఆధారముగా అడగాలి, ఆయనకు లోబడటానికి అంగీకరించి, అప్పుడు ఆయన చేసేది చూడు. ప్రియులారా, చూస్తూనే ఉండండి. దీనిని గురించి ఇంకా మనము మాట్లాడుకోనున్నాము మరియు ఒక సమూహములో శిష్యులుగా చేసే సమయములో దీనినెలా ఉపయోగించుకోవాలనేవి మనము వచ్చిన తర్వాత మాట్లాడనున్నాము, సరేనా, కనుక చూస్తూనే ఉండండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది, మేము వచ్చాము. మేము శిష్యులనుగా చేయుటలోని అనుభవ పూర్వక విషయాలను మాట్లాడుతున్నాము. ఇక్కడ మనము శిష్యులుగా చేయుటలో బైబిలును ఎలా ఉపయోగించుకోవాలి, మరియు ప్రార్థనను గురించి కూడా మాట్లాడుకున్నాము; శిష్యులను తయారు

చేయుటలో ప్రార్ధన ప్రాధాన్యత ఏమిటి? మరియు ప్రార్ధన ఆసక్తికరమైనది. మన ప్రార్థనలకు జవాబివ్వనున్నానని దేవుడంటున్నాడు. మనలో అనేకులు, దానిని విశ్వసించము కదా. దేవుడు ఇతరులకు చేస్తాడనుకుంటాము. కాని అయితే నా పాత జీవితము వలన, లేక నాదగ్గర అంత సామర్ధ్యము లేనందున, లేక నాకు విశ్వాసము లేనందున, మన జీవితములో ఇది చేయమని అడగటానికి కూడా మనము ప్రయత్నించము. మరియు, రోబి, ప్రజలు ఏది తెలుసుకోవాలను కుంటున్నారంటే, నేను దేని గురించి ప్రార్థించాలి, మరియు దేవుడు నా ప్రార్థనలకు జవాబిస్తాడనే నమ్మకము నాకేది కల్పిస్తుందంటారు.

**డా. రోబ్బి గల్లాటే:** అవును. మంచిది, ప్రార్ధనను మూడు ప్రధాన విషయాలుగా చెప్పవచ్చు. మొదటిగా, ఒక విశ్వాసి వ్యక్తిగతముగా ప్రార్ధనా జీవితము కలిగియుండాలి. అనగా మనమే ఏకాంతముగా దేవునితో గడిపే సమయమును కలిగియుండాలి; మన టీవీని ఆపెయ్యాలి, మన మొబైలు ఆపివెయ్యాలి, దేవునితో ఏకాంతముగా గడపాలి, కేవలము మనము దేవుడే, దేవుని మాట వినడము, దేవునితో మాట్లాడటము.

కాని అందరమూ కలిసి ప్రాధనాసమయము కలిగియుండాలి, మనము సంఘమంతటితో కలిసి ప్రార్ధించుట. మరియు సంఘముగా దీనిని మనము చేస్తాము. మరియు కొన్ని సందర్భములలో నేను సంఘమునకు వెళ్లి మీరందరూ ఐక్యముగా నాకొరకు ప్రార్థిస్తారా? అని అడిగేట్లుగా చేసిన అనారోగ్యమును మరియు హృదయమై ఒత్తిడిని దేవుడు కలిగించాడు.

కాని కొన్ని సమయాలలో సమూహముగా లేక శిష్యులుగా చేయు సమూహముతో ప్రార్థించే ప్రక్రియను మర్చిపోతున్నాము. న సమూహములో ఇంకా చివరికి ఈ రోజు వరకు కూడా ప్రార్ధనా సహకారులుగా ఉన్న వారిని కలిగియున్నాను. మరియు నా జీవితములో ప్రత్యేకమైన వ్యక్తి జోడి, అనే వారొకరు ఉన్నారు. మరియు నేను ఎలా ప్రార్థించాలో తెలుసనుకున్నాను, తర్వాత నేనాయనను కలుసుకున్నాను. అయితే ఆయన ప్రార్ధనా

యోదులలో గొప్పవారు, పాతకాలంలో ఉన్నవారిలా. ఆయన నన్ను బాధ్యత కలవానిగా చేసాడు. ఆయన రోజంతా నాకు ఫోను చేసి అడుగుతుండేవారు, "మంచిది, జోడి, మీకర్ధము కాదు. నేనెంతో పనిలో ఉన్నాను". మరియు అతననేవాడు "మనము తప్పక ప్రార్థించాలి". మరియు ఇది చేయటము మంచిది. మరియు అదెలా చెయ్యాలో ఆయన చెప్పేవారు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఇంకా నేననుకునేది, రోబి, ప్రజలంటుంటారు, చూడండి, దేవుని వాక్యమును చదువుటలో మరియు ప్రార్దించుటలో, "ప్రభువా, దేవుని వాక్యములోనుంచి మీరేదయినా చూపిస్తే నేను దానికి లోబడతాను", అప్పుడు బైబిలు సజీవంగా అనిపిస్తుందంటారు. తర్వాత మీరొకవేళ "ప్రభువా, నీవే ద్వారము తెరుస్తావా, నేనేమి చెయ్యాలో నాకు మీరు చూపిస్తే, వాటిని నాకు అందుబాటులో ఉంచేత, అప్పుడు నిజముగా నేను దానిని చేయట ప్రారంభించి దానిని చేయడానికి ప్రయత్నిస్తానంటారు". దేవుడు నీ ముందు ఎన్ని అవకాశాలను ఉంచాడో చూచినప్పుడు ఆశ్చర్యమనిపిస్తుంది. ప్రభువును గురించి మాట్లాడటను ప్రారంభించడానికి నీకు ప్రజలు కావాలని మీరు దేవుని అడిగితే ఆయన ఎక్కడి నుండైనా ప్రజలను సమకూర్చుతారు. వారక్కడికి వస్తారు. మరియు అకస్మాత్తుగా ప్రజలు తమ సమస్యలను గురించి మాట్లాడతారు: "నా సన్నిహితుడు మరణించాడు" లేక నా బిడ్డకు బాగాలేదు, మరియు అకస్మాత్తుగా దేవుడు వారి జీవితములో ప్రార్థనకు ఎలా జవాబిస్తాడో మరియు దేవుడు వారికెలా సహాయపడ గలడో చెప్పడానికి ద్వారము తెరిచినాడని గుర్తించులాగున ఆ వ్యక్తిని తీసుకు వచ్చాడని నీవు గ్రహిస్తావు. ఇప్పుడు, ప్రార్ధన గురించి మాట్లాడేప్పుడు వచ్చే ఒక ప్రశ్నేమంటే, మన జీవితముకై దేవుని ప్రణాళికేమిటో మనకెలా తెలుస్తుంది? మనము సరైన విషయముకై ప్రార్థిస్తున్నామని మనకెలా తెలుస్తుంది?

డా. రోబ్బి గల్లాటే:   అవును. ప్రజలు ఎప్పుడూ నన్నడుగుతుంటారు. "రోబి, నా జీవితములో భవిష్యత్తులో ఏమి జరగనున్నది?" వారు నిజముగా అడుగుతుండేది, "నేనెవరిని పెళ్లిచేసుకోవాలి?" "నేనెక్కడికి వెళ్ళాలి?" "నేనేలాంటి ఉద్యోగం చెయ్యాలి?" అలాంటివారికి నేనుచెప్పేదేమంటే : 95% దేవుని ప్రణాళిక ఇప్పటికే ఆయన వాకల్యములో తెలియ చేయబడింది, కనుక వారిప్పుడు ఆ  5 శాతమే అడుగుతునారు. కనుక మనకు తెలిసిన దానితోనే ప్రారంబిద్దాము. దేవుడు మనలను ఏది చేయమని చెబుతున్నాడో మనకు తెలుసు.  కనుక అది దేవుని వాక్యమును అర్థము చేసుకొనుట, తర్వాత దానిని వినుట, మరియు దానికి విధేయత చూపుట మరియు మనజీవితములో దానిని పాటించుట.

కాని మరొక మార్గము, ఇది శిష్యులను చేయు ప్రక్రియలో ఇది మంచిది, దేవుని ప్రణాలికను తెలుసుకోగలిగే మార్గములలో ఒకటి ఆత్మీయ క్రమశిక్షణ. మనమెప్పటి వరకు దానిని మాట్లాడుకున్నాము: ఒక వ్యక్తి జీవితములో వాక్యము యొక్క ప్రాధాన్యతను గురించి మనము మాట్లాడాము. మరియు వాక్యమును కంఠస్థము చేయుట ఎంత ముఖ్యమో తెలుసుకున్నాము. ప్రార్ధన జీవితమును గురించిప్పుడు మాట్లాడుకున్నాము. దేవునికి ప్రార్థించి, దేవుని అడిగి, దేవుని వెదకి, దేవునితో ఏకాంత సమయము గడిపినప్పుడు ఆయన ప్రణాళికేమిటో బయలుపర్చడం ప్రారంభిస్తాడు. ముఖ్యమైఅడిగా నేను చెప్పాలనుకునేది మనజీవితముకై దేవుని ప్రణాళికలోని సగభాగము మనకిప్పటికే తెలుసు. అదే మనము చూస్తాము మత్తయి 28:18-20, "వెళ్లి సమస్త జనులను శిష్యులుగా చేయుడి". కనుక "నేనేమి చెయ్యాలి? దేవుడు నన్ను ఏది చేయమంటున్నాడని?" అనుకునే వారు ఇప్పుడు శిష్యులనుగా చేయుట దగ్గర ప్రారంభించవచ్చు.

డా. జాస్ ఆంకర్ బర్గ్:    : అవును. దేనికొరకు మీరు ప్రార్థించాలి మరియు మీ జీవితముకై దేవుని ప్రణాళిక ఏమిటో ఎలా తెలుసుకోవాలని చెప్పిన వైషయాలు కూడా నాకెంతో నచ్చినవి. మీకొరకు మీరు

ప్రార్థించుకోవాలంటే. మీకొరకు మీరు ప్రార్థించుకొనుటను మించి మీరు ఇతరులకొరకు ఎన్ని ప్రార్థనలు చేయబడినవనేది చూడటానికి ఎంతో అద్భుతముగా అనిపించాయి. మరియు మీరు శిష్యులను సిద్ధముచేసే సమూహములో ఉన్నప్పుడు వారు తమ గురించి కాక మీగురించి మీ ఉద్యోగమూ, మీ కుటుంబము ఇలా వాటి గురించి వీటిగురించి ప్రార్థించులాగున మీరు గమనించాలి. ఎందుకంటె కొన్నిసార్లు మనము సందేహములు నివృత్తి చేయుటకు, నిరుత్సాహము, భయము, జరగనున్న సంగతులు మరియు మనము తీసుకునే నిర్ణయాలపై సందిగ్దత వంటి వాటిని నివృత్తి చేయనున్నాము. అయితే మనము, "దేవా ఇది చేయుటకు నాకు శక్తి నివ్వండి. దీనికొరకు జ్ఞానము నివ్వండంటున్నాము". కొన్నిసార్లు దేవుడు నీకు ఉద్యోగము నిస్తే నీవు, "ప్రభువా, నాకు, నాకిది చేయగల సామర్థ్యము లేదంటున్నావు". అయిననో దేవుడు నిన్ను దానిలోనుండి నడిపించి చేయుటకు కావలసిన సహాయము నిస్తున్నాడు. మీరు ఎదురుకునే శోధనలను గురించి మరియు దేవుని దగ్గరనుండి నీవు తెలుసుకోవాలనుకుంటున్న వాటి గురించి ప్రార్థించుకోవాలి. ఈ విషయముల గురించి మాట్లాడుతున్నప్పుడు ఇంకా ఏ విషయాలు నీకు గుర్తుకు వస్తున్నాయి?

**డా. రోబ్బీ గల్లాటే:** మంచిది, మీరు సరైన స్థలములో ఉన్నారనుకుంటున్నాను. ఇది ఎవరికైతే ఎక్కువ అవసరమో అనగా నీకొరకు నీవు ప్రార్థిస్తున్నావు. నా ఉద్దేశము, మనకు దేవుని ఆలోచన అవసరము, దేవుని నడిపింపు అవసరము. మరియు నీవు ఈ ప్రభావము నుండి బయటకు వెళ్లిన తర్వాత. నీవు నీ కుటుంబముకొరకు, వ్యక్తిగత అంశాలు, ఆర్థిక ఇబ్బందులు, వ్యక్తిగత లోటులకొరకు ప్రార్థించుట ప్రారంభించవచ్చు. వాటి తర్వాత నీవు నీ సంఘములోని కుటుంబాలకొరకు నీవు ఎరిగిన వారికొరకు ప్రార్థించవచ్చు. తర్వాత మీరు తప్పకుండా ఇతర దేశములలో దేవునికొరకు మిషనరీలుగా పనిచేస్తున్న వారికొరకు ప్రార్థించాలి. నేను కూడా తప్పక వారికొరకు ప్రార్థించడానికి ప్రయత్నిస్తాను. మనము మన

సంఘములోని వారు, మన పాస్టరు, సంఘ నాయకుల కొరకు ప్రార్థిస్తుండవచ్చు. దేవుడు అందుబాటులోనే ఉన్నాడు. ఆయన మన జీవితములో పనిచేయాలనుకుంటున్నాడు. కాని అనేకసార్లు ఆయనను మన జీవితములో కలిగియుండకుండానే మన జీవితాలను జీవిస్తుంటాము. ప్రార్థన దానిని చేస్తుందని నా ఉద్దేశము. ప్రార్థన "దేవా, నీవు నాకు కావాలి. నీపై నేనాధారపడియున్నాను. నిన్ను ప్రేమిస్తున్నాను. నా జీవితములో నీవు భాగమై యుండాలనుకుంటున్నానని చెప్పునట్లు చేస్తుంది".

డా. జాన్ ఆంకర్ బర్గ్: : అవును. నా వ్యక్తిగత ఉపమానముతో ఈ కార్యక్రమాన్ని ముగించాలనుకుంటున్నాను, సరేనా. నాలుగు సంవత్సరాల క్రితం నాకు గుండె ఆపరేషను చేయవలసి వచ్చింది. రెండు రోజులలో ఆపరేషను చేయాలంటే నేను ఒక సమావేశములో నుండి అక్కడికి వెళ్లాను, సరేనా. నా చాతిని కోయడానికి, అని అనుకుంటున్నాను, ముందు రోజు రాత్రి అనుకుంటాను, నిజానికి, వారు ఎలా దానిని చేయనున్నారా అదంతా మీకు చెప్పలేను. కనుక ముందు రోజు రాత్రి నేను దేవునితో, "నేనిది చేయించుకోలేను. దీనిని చేయించుకోడానికి అవసరమైన మనో నిబ్బరము నాకు లేదు. నీవు నాకు సహాయము చేస్తేనే., లేదంటే, నేను పెద్ద సమస్యలో ఉన్నట్లే. నాకు శారీరక బలముకాని ధైర్యము కాని లేదన్నాను". అయితే తరువాతి రోజు నేను నిద్ర లేచినప్పుడు దేవుని శాంతి నాకు కలిగినట్లు నాకింకా గుర్తున్నది. అది దాదాపు నీళ్లలా ఉంది, రోబి. నేనేమంటానంటే, నేను లేచాను అక్కడికి నడుచుకుంటూ వెళ్లాను, అది దాదాపు ఒకరితో భోజనమును వెళ్లినట్లుగానే ఉంది. నేను నర్సులతో సరదాగా మాట్లాడుతున్నాను, నేనక్కడ పడుకున్నాను, వారు అనేక వైరులన్ని పెట్టారు. కాని నాకు పరిపూర్ణ శాంతి ఉన్నది. అవునండి పరిపూర్ణ శాంతి అవన్నీ జరుగుతున్ననూ. అక్కడినుండి బయటకు వచ్చిన తర్వాత కూడా నాకు పరిపూర్ణ శాంతి ఉన్నది.

దేవుని సన్నిధికి వెళ్లిన నా స్నేహితుని కొరకు ప్రార్థించాను. అతడు రెండు సంవత్సరాల నుండి కేన్సరు వ్యాధితో బాధపడుతున్నాడు అతనితో కలిసి ప్రార్థించేవాడిని. ఎంతో గొప్ప బాధను మరియు అనుమానములను కలిగిన మిగిలిన స్నేహితులుకూడా ఇప్పుడు నాకున్నారు. వారి భవిష్యత్తేమిటో వారికి తెలియదు. నేనంటున్నాను, చూడండి, మానమలాంటి పరిస్థితిలో ఉన్నప్పుడు, నేనెప్పుడూ యేసే మన మాదిరిగా భావించుకుంటాను. ఆయన సిలువ శ్రమను అనుభవించాడు, అయినా ఆయన చెబుతున్నది, "మీకు తెలుసా, తండ్రీ, నేనిది భరించగలనో లేదో నాకు తెలియదు. మరొక టేమైనా నన్ను చేయమంటావా?" అన్నాడా, కాని అతడంటున్నది, "లేదు, నీ చిత్తమిదే అయితే, నాకు సహాయము చేయుము". నేను దానిని చూచాను. యేసు సహాయము కొరకు అడిగితే, మనకూడా సహాయము అడగవచ్చు. పరిశుద్ధాత్మ నీకు సహాయము చేసి కావలసిన శక్తి నిస్తుంది.

కనుక మనమందరము తెలుసుకోవలసిన విషయాలలో ఇది ఒకటి. మనమందరమూ ప్రభువు మనలను పరలోకానికి తీసుకు వెళ్లగల స్థానముకు రావాలి. అదెలా జరుగుతుందని మనమందరమూ అనుకుంటున్నాము. అదే విధమైన ప్రక్రియ అయినా, ప్యూరిటనులు చెబుతుంటారు, "మీరు చనిపోయినప్పుడు, మీకు చనిపోయే కృప లభిస్తుంది". మీరిక్కడికి వెళ్లేంతవరకు ఆ కృప దొరకదు, కాని నిజమేమంటే, మీరిక్కడికి వెళ్ళినప్పుడు, అందుబాటులోనికి వస్తుంది. మరియు నేను చెప్పగలిగేది, ప్రియులారా, మన ప్రార్ధనా జీవితము క్రైస్తవ, క్రైస్తవ జీవితము జీవించుటలో ముఖ్యమైనది.

ఇప్పుడు, వచ్చేవారంలో ఇతరులను శిష్యులుగా చేసే క్రమములో ప్రతివారికి ఎదురయ్యే విషయాలను గురించి చర్చించనున్నాము. మేము అద్భుతములను గురించి చెప్పనున్నాము: వారు చేసియుంటారని మీరు అస్సలు ఊహించని పాపములను ప్రజలు ఒప్పుకోడాన్ని మీరు చూడనున్నారు, సరేనా. ఆశ్చర్యపోకూడా ఎలా

ఉండాలో నేను నేర్చుకున్నాను, ఎందుకంటే మనమందరమూ పాపులమే. మరియు ప్రజలు నమ్మకముగా తమను పూర్తిగా ఒత్తిడికి గురిచేస్తున్న మరియు ఆత్మీయ జీవితములో ఎదగనివ్వకుండా చేస్తున్న వాటిని చెప్పగలగడము మరియు మీరీ శిష్యులనుగా చేయు అవకాశము ద్వారా దేవుడు వారికెలా విజయమివ్వగలడు ఒక మంచి పరిణామమనుకుంటున్నాను. కనుక, ప్రియులారా, వచ్చే వారం తప్పక చూస్తారనుకుంటాను ఎందుకంటె మేము శిష్యులనుగా సిద్ధము చేస్తున్న సమయములో ఎదురయ్యే సమస్యలు, అద్భుతముల గురించి మరియు వాటిని ఎలా పరిష్కరించాలనే విషయాలను చెప్పనై యున్నాము.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**